మన్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

బెల్లంపల్లి, ఏప్రిల్ 9 : వేసవిలో ప్రజల తాగునీటి సమస్యల పరిష్కారానికి డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, కలెక్టర్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ గోపు మల్లారెడ్డి తెలిపారు. కంట్రోల్ రూమ్ నంబర్ 08735-222159, నీటి సరఫరా విభాగం సూపర్‌వైజర్ టీ రాజారాంసింగ్ 8885149953కు ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు తాగు నీటి ఇబ్బందులు చెప్పవచ్చని సూచించారు.

615 మంది భక్తుల మాలాధారణ

దండేపల్లి, ఏప్రిల్9: మండలంలోని గూడెం సత్యనారాయణ స్వామి ఆలయంలో ఉగాది సందర్భంగా మంగళవారం భక్తుల సందడి నెలకొన్నది. ఈవో సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు. గుట్టపై ఉన్న హనుమాన్ ఆలయంలో 615 మంది హనుమాన్ మాలాధారణ చేశారు.

నేడు నీటి సరఫరా బంద్

మంచిర్యాలటౌన్, ఏప్రిల్ 9: మంచిర్యాలలోని 36 వార్డుల్లో ఈ నెల 10న నీటి సరఫరా బంద్ అవుతుందని కమిషనర్ మారుతీ ప్రసాద్ తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టునుంచి తాగునీటిని తీసుకువచ్చే పైపులైన్ల మరమ్మతులు, ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రపరుస్తున్న నేపథ్యంలో నీటి సరఫరాను బంద్ చేయనున్నామని, ఇందుకు పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

ఘనంగా పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం

మాట్లాడుతున్న డీఈవో యాదయ్య

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 9 : పీఆర్టీయూ తెలంగాణ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళ వారం హైటెక్ సిటీ కార్యాలయంలో జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ధరణికోట వేణుగోపాల్, సూరినేని గంగాదర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. సంతోష్ శర్మచే పంచాంగ శ్రవణం చేయించి ఉగాది పచ్చడి, బూరెలు పంపిణీ చేశారు. మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈవో యాదయ్య, ఎంఈవో జే పోచయ్య, టీఎన్టీవోస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జీ శ్రీహరి, రామ్మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా ఉగాది

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఆసిఫాబాద్‌టౌన్: ఉగాది పచ్చడిని పంపిణీ చేస్తున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను మంగళవారం మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ఊరూరా ఘనంగా నిర్వహించుకున్నారు. వేకువజామునే ఇండ్ల వద్ద పూజలు చేశారు. ఆలయాల్లో పంచాంగ శ్రావణం రాశి ఫలాలను తెలుసుకున్నారు. వానకాల పంట వేయడానికి కొత్త సంవత్సరం రోజున రైతులు తమ చేలల్లో దుక్కులు దున్నుకున్నారు. అరకపట్టి పనులు ప్రారంభించారు. ఇంటింటా ఉగాది పచ్చడి, బూరెలు చేసుకొని కుటుంబ సభ్యులు అందరికీ పంపిణీ చేశారు. కొత్త సంవత్సరంలో అన్ని శుభాలే జరగాలని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు.

మంచిర్యాల నియోజకవర్గంలో..

దండేపల్లి/జన్నారం/సీసీసీ నస్పూర్/లక్షెట్టిపేట/మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 9: మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 4: మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాతమంచిర్యాలలో సాయిబాబా ఆలయంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ రావు కుటుంబసభ్యులతో కలిసి బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. విశ్వనాథ స్వామి దేవస్థానంలో ఈవో ముక్త రవి బూడి దామోదర సిద్ధాంతి చేత పంచాంగ శ్రవణం నిర్వహించారు.

ఏబీఏపీ ఆధ్వర్యంలో.. అఖిల భారత ధర్మ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల్ రావు అన్నారు. మంచిర్యాల బస్టాండ్ ఎదురుగా రాజు కమ్యూనికేషన్ సెంటర్ వద్ద నిర్వహించిన ఉగాది వేడుకలను జిల్లా అధ్యక్షుడు డా.చుంచు రాజ్‌కిరణ్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏబీఏపీ ఉపాధ్యక్షుడు వొడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి ఎల్క సంతోష్, జిల్లా కోశాధికారి బొడ్డు లక్ష్మణ్, పీఆర్ఏ భాస్కర్ల రాజేశం, ఆర్గనైజింగ్ కార్యదర్శి నగునూరి శ్రీనివాస్, ప్రభాకర్, సిరిపురం రాజేశం, బేతి సత్యనారయణ, సభ్యులు పాల్గొన్నారు. పట్టణంలోని గోపాల్ వాడలో హనుమాన్ ఆలయంలో మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో తెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు కర్ణకంటి రవీందర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు అంగళం రాజేశం, అర్చకుడు నరసింహచారి, సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

దండేపల్లి మండల కేంద్రంతో పాటు మామిడిపెల్లి, చింతపల్లి రామాంజనేయ ఆలయాల్లో పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు. రైతులు అరకలు కట్టి పనులు ప్రారంభించారు. మహమ్మాయి అమ్మవారికి విశ్వబ్రాహ్మణులు పూజలు చేశారు. చిన్నారులకు మెడలో కుడకలతో తయారుచేసిన దండలు వేశారు. జన్నారం మండలంలో అన్ని గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. రేండ్లగూడ రామాలయంలో హన్‌మాన్ చాలీసా పారాయణం చేశారు. నస్పూర్‌లోని సీసీసీ కార్నర్ వద్ద వర్తక వ్యాపార సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ సుర్కిళ్ల వేణు ప్రారంభించారు. అనంతరం వర్తక వ్యాపార సంఘం ప్రతినిధులు ప్రజలకు ఉగాది పచ్చడి, బూరెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వర్తక వ్యాపార సంఘం అధ్యక్షుడు వంగళ సుధాకర్, ఉపాధ్యక్షుడు సిరిపురం రామన్న, ప్రధాన కార్యదర్శి కొమ్మిడి మల్లారెడ్డి, కార్యదర్శి సిరిపురం ధర్మన్న, కౌన్సిలర్ బేర సత్యనారాయణ, సింగిల్ విండో డైరెక్టర్ ధర్ని మధూకర్, సిరిపురం ధర్మన్న, పుప్పుడి బాపురెడ్డి, కొండి శంకరయ్య, పిడుగు రామస్వామి, ఆడేటి మోహన్, గజ్జెల్లి రాజలింగు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట పట్టణంలోని హనుమాన్ ఆలయం, కన్యకాపరమేశ్వరీ, సాంబశివాలయం, ఇటిక్యాలలోని శ్రీలక్ష్మీనరసింహం స్వామి ఆలయాల్లో పంచాంగం భక్తులకు వేద పండితులు వినిపించారు.

బెల్లంపల్లి నియోజకవర్గంలో..

బెల్లంపల్లి /బెల్లంపల్లిరూరల్/ వేమనపల్లి/ తాండూర్/కన్నెపల్లి/నెన్నెల, ఏప్రిల్ 9 : బెల్లంపల్లి పట్టణంలోని గొంతెమ్మగుట్ట పోచమ్మ ఆలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బింగి సత్యనారాయణ, నెల్లి సమ్మయ్య, రవీందర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. బెల్లంపల్లి మండలంలోని కన్నాల బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేసి పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మాసాడి శ్రీదేవిశ్రీరాములు, ధర్మకర్తల మండలి సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. చంద్రవెల్లి గ్రామంలో గల సోమేశ్వర ఆలయం, సాయిబాబా ఆలయం, బుచ్చయ్యపల్లిలోని హనుమాన్ ఆలయం, లింగాపూర్‌లోని శివాలయాల్లోనూ పంచాంగ శ్రవణం నిర్వహించారు. తాండూర్ మండలంలోని మాదారం కోదండ రామాలయం, అచ్చలాపూర్ కేదారేశ్వర స్వామి ఆలయం, వివిధ ఆలయాల్లో వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాంగ శ్రావణం చేశారు. వేమనపల్లి మండలంలో ఉగాది వేడుకలు అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో పూజలు చేసి రైతులు వ్యవసాయ పనులను ప్రారంభించారు. కన్నెపల్లి, భీమిని మండలాల్లో రైతులు వ్యవసాయ పనులను ప్రారంభించారు. కన్నెపల్లిలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో వసంత నవరాత్రులు ప్రారంభమయ్యాయి. శ్రీరామనవమి వరకు వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నెన్నెల మండలంలో ని పలు గ్రామాల్లో రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించారు. విశ్వబ్రాహ్మణులు వారి పని ముట్లు, యంత్రాలకు పూజలు చేశారు.

బెల్లంపల్లి రూరల్ : బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో పంచాంగం వింటున్న భక్తులు

చెన్నూర్ నియోజకవర్గంలో..

చెన్నూర్ టౌన్ /మందమర్రి /చెన్నూర్ రూరల్ / కోటపల్లి /రామకృష్ణాపూర్, ఏప్రిల్ 9 : చెన్నూర్ పట్టణంలో పట్టణంలోని శివాలయం, సాయిబాబా ఆలయంతో పాటు పలు ఆలయాల్లో పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. చెన్నూర్ మండలంలోని ఆస్నాద్, పొక్కూర్, కిష్టంపేట,. కొమ్మెర, నాగాపూర్, సోమన్‌పల్లి, చింతలపల్లి, ఎర్రగుంటపల్లి, బుద్ధారం. సంకారం గ్రామా ల్లో వేడుకలు నిర్వహించారు. వ్యవసాయ పనులు ప్రారంభించారు.

మహమ్మాయి ఉత్సవాలు ప్రారంభం.. ఉగాది సందర్భంగా మహమ్మాయి అమ్మవారికి విశ్వబ్రాహ్మణులు నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పనిముట్లను మండపంలో ఉంచి పూజలు చేశారు. కోటపల్లి మండలంలో ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. కోటపల్లి హనుమాన్ మందిర్‌లో పంచాంగ శ్రవణం నిర-్వహించారు. మందమర్రిలో పాతబస్టాండ్ ఏరియాలో మేము సైతం చలి వేంద్రంలో మున్నూరు కాపు మహాసభ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. పలు చోట్ల వివిధ కుల, స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేము సైతం అధ్యక్షుడు భూబత్తుల శ్రీనివాస్, మున్నూరు కాపు మహాసభ పట్టణ అధ్యక్షుడు మిట్ట లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ రామకృష్ణాపూర్ పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య తన నివాసంలో కౌన్సిలర్లు, ముఖ్య నాయకులతో కలిసి ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు డా.రాజారమేశ్‌బాబు, కౌన్సిలర్లు జాడి శ్రీనివాస్, రేవెల్లి ఓదెలు, జిలకర మహేశ్, పట్టణ యూత్ అధ్యక్షుడు దాసరి రాకేశ్, బీఆర్ఎస్ నాయకులు ఎల్లబెల్లి మూర్తి, పిల్లి సతీశ్, బత్తుల కుమార్ పాల్గొన్నారు. కోదండ రామాలయం ప్రాంగణంలో పూజారి అంబ ప్రసాద్‌శర్మ, విజయ గణపతి ఆలయంలో పురోహితుల సంఘం అధ్యక్షుడు వేదపండితులు బూర్గుల రామకృష్ణమూర్తి, తనుగుల రాజేందర్ శర్మ, సతీశ్ శర్మ, వేణుగోపాల్ శర్మ పంచాంగ శ్రవణం చేశారు.

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో..

కాగజ్‌నగర్/బెజ్జూర్/జైనూర్/వాంకిడి/దహెగాం/రెబ్బెన/లింగాపూర్, ఏప్రిల్ 9 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా మంగళవారం క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఇళ్లను మామిడి తోరణాలతో అలంకరించుకున్నారు. షడ్రుచుల ఉగాది పచ్చడి తయారు చేసుకొని ఇంటిల్లి పాది తాగారు. పిండి వంటలు చేసుకొని సహాపంక్తి భోజనాలు చేశారు.

మంచిర్యాల ఏసీసీ : సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

క్రోధి నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. ఉదయమే ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. నూతన తెలుగు సంవత్సరాన్ని పురస్కరించుకొని రైతులు వానకాలం సాగు పనులకు శ్రీకారం చుట్టారు. ఉగాది వేళ ప్రారంభిస్తే దిగుబడులు అధికంగా వస్తాయని రైతుల నమ్మకం. రైతులు వ్యవసాయ యంత్ర పరికరాలతో పాటు కాడెద్దులకు ప్రత్యేక పూజలు చేశారు. బెజ్జూర్‌లోని రంగనాయక ఆలయ ప్రాంగణంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో, రెబ్బెన మండలం గోలేటిలో బెటర్ యూత్ బెటర్ సొసైటీ, స్నేహ సేవా సమితి ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే కోవ లక్ష్మి నివాసంలో ఘనంగా వేడుకలు

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 9 : క్రోధి నామ సంవత్సరం ప్రజలందరికీ కలిసిరావాలని, ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆకాంక్షించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో తన నివాసంలో భర్త సోనేరావ్ కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు, పార్టీ కార్యకర్తలతో కలిసి ఉగాది వేడుకలు నిర్వహించారు. అనంతరం ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సందీప్, నిసార్, ప్రేమ్ కుమార్, రవీందర్ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేశ్, ప్రధాన కార్యదర్శి జక్కయ్య, ఉపాధ్యక్షుడు పురుషోత్తం బాలేశ్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మారుతి పటేల్, డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్, మండలాధ్యక్షుడు సాయికృష్ణ, నాయకులు, సింగిల్ విండో వైస్ చైర్మన్ రుకుం ప్రహ్లాద్ పాల్గొన్నారు. మండలంలోని మోతుగూడలో రైతులు ప్రత్యేక పూజలు చేసి దుక్కులు దున్నారు.

కౌటాలలో..

కౌటాల, ఏప్రిల్ 9: కౌటాలలోని సదాశివేట శివాలయం, కంకలమ్మ కేతేశ్వర స్వామి ఆలయం, కోదండ రామాలయం, తలోడిలోని హనుమాన్ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సదాశివేట శివాలయంలో శివపార్వతుల ఉత్సవ మూర్తుల పల్లకీ ఊరేగించారు. అర్చకులు అంబేద శంకరయ్య, అంబేద సంతోష్, చంద్రశేఖర్ శర్మ, కంకలమ్మ కేతేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపకుడు సులువ కనకయ్య, తదితరులున్నారు. వివిధ గ్రామాల్లో రైతులు పొలం పనులకు శ్రీకారం చుట్టారు.

కెరమెరిలో..

కెరమెరి, ఏప్రిల్ 9: మండలంలోని ఆదివాసులు ఎడ్లను అలంకరించారు. అనంతరం చేనుకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసి, నైవేద్యాలను ఎడ్లకు తినిపించిన తర్వాత గ్రామస్తులందరూ కలిసి సహాపంక్తి భోజనం చేశారు. సేవాలాల్ దీక్ష పరులు శంకర్‌లొద్దికి వెళ్లి శివలింగం వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

కెరమెరి: సహపంక్తి భోజనం చేస్తున్న ఆదివాసులు

రామకృష్ణాపూర్ : విజయ గణపతి ఆలయంలో పంచాంగ శ్రవణం..

మంచిర్యాల ఏసీసీ : పట్టణంలో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న ఏబీఏపీ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల్ రావు

అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత

తాండూర్, ఏప్రిల్ 9 : అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని మండలంలోని రెచిని గ్రామ శివారులో పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. తాండూర్ ఎస్ఐ జగదీశ్‌గౌడ్ తెలిపిన వివరాల మేరకు కన్నెపల్లి మండలంలోని జన్కాపూర్‌కు చెందిన గుల్గా రాకేశ్ బొలెరో ట్రాలీ వాహనంలో అక్రమంగా 12.5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డాడు. బియ్యంతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి రాకేశ్‌పై కేసు నమోదు చేసినట్లు వివరించారు. కన్నెపల్లి మండల పరిసర ప్రాంతాల్లోని ప్రజల వద్ద నుంచి ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు ఎస్ఐ జగదీశ్‌గౌడ్ చెప్పారు.

తాగునీటికి తప్పని కష్టాలు

- మరమ్మతులకు నోచుకోని మోటర్లు

చెన్నూర్ రూరల్, ఏప్రిల్ 9: చెన్నూర్ మండలంలో నీటి కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించనప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. మొన్న కిష్టంపేట, నేడు లంబాడీపల్లితో పాటు పలు గ్రామాల్లో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. లంబాడీపల్లిలో మహిళలు ఖాళీ బిందెలతో ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో 20 రోజులుగా బోర్లు పని చేయకపోవడంతో నీరు లేకుండా ఇబ్బందులు పడుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో విద్యుత్ బోరు చెడిపోతే రెండు రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపేది. ఆ రెండు రోజులు జీపీ ట్రాక్టర్లో తాగునీరు సరఫరా చేసేది. కాంగ్రెస్ ప్రభుత్వంలో 20 రోజులు గడిచినా అధికారులు సమస్యను పట్టించుకోవడం లేదని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బోర్లకు మరమ్మతులు చేపట్టి నీటి సమస్య తీర్చాలని మహిళలు కోరుతున్నారు.

ఖాళీ బిందెలను చూపుతున్న మహిళలు

లంబాడీపల్లిలో పని చేయని బోరు

రాంజీగోండ్ పోరాటం యువతకు స్ఫూర్తిదాయకం

- వర్ధంతి వేడుకల్లో ఆదివాసీ సంఘాల నాయకులు
- విగ్రహాలు, చిత్రపటాల వద్ద నివాళి

స్వాతంత్ర్య సమరయోధుడు మర్సుకోల రాంజీ గోండ్ పోరాటం యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు నాయకులు, వక్తలు అన్నారు. మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో రాంజీ గోండ్ 167వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 9: జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ బాలుర గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల సమీపంలో రాంజీగోండ్ చౌరస్తాలో రాజ్‌గోండ్ సేవా సమితి గోడ్వాన పంచాయతీ రాయిసెంటర్, రాంజీగోండ్ వారసుడు మర్సుకోల తిరుపతి ఆధ్వర్యంలో మంగళవారం రాంజీగోండ్ 167వ వర్ధంతి నిర్వహించారు. గోండుల సంప్రదాయంగా డోలు వాయిద్యాలతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో రాజ్‌గోండ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్, రాంజీగోండ్ వారసులు మర్సుకోల తిరుపతి, రాజ్‌గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు కేశవరావు, గోడ్వాన పంచాయతీ రాయిసెంటర్ జిల్లా అధ్యక్షుడు మోతీరాం , మడావి నర్సింగ్‌రావ్, రాజ్‌గోండ్ సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

బెజ్జూర్‌లో..

బెజ్జూర్, ఏప్రిల్ 9 : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రాంజీ గోండ్ వర్ధంతి నిర్వహించారు. బీఆర్ఎస్, ఆదివాసీ నాయకులు రాంజీ గోండ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదివాసీ జిల్లా నాయకుడు సోయం చిన్నయ్య, జడ్పీటీసీ పంద్రం పుష్పలత, బీఆర్ఎస్ నాయకులు ఖాజా సమీయుద్దీన్, జ్యోతి, సామల రాజన్న, చిప్పకుర్తి దేవాజీ, రౌతు లచ్చన్న, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌టౌన్: రాంజీగోండ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

తిర్యాణి మండలంలో..

తిర్యాణి, ఏప్రిల్ 9 : మహనీయుల త్యాగాలను నేటి యువత మరవకుండా ఆదర్శంగా తీసుకోవాలని ఆదివాసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోట్నాక ప్రవీణ్ కుమార్, తుడుందెబ్బ మండలాధ్యక్షుడు భాస్కర్ అన్నారు. మండల కేంద్రంలోని రాంజీగోండ్ చౌరస్తాలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో మర్సుకోల రాంజీగోండ్ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి వెడ్మ భగవంతరావ్, డివిజనల్ అధ్యక్షుడు సుభాష్, నాయకులు పాల్గొన్నారు.

కాసిపేట మండలంలో..

కాసిపేట, ఏప్రిల్ 9 : కాసిపేట మండలంలోని కొండాపూర్ యాప చౌరస్తాలో తుడుందెబ్బ మండల కమిటీ ఆధ్వర్యంలో మొట్ట మొదటి ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోధుడు మర్సుకోల రాంజీగోండ్ 167వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తుడుందెబ్బ నాయకులు మాట్లాడుతూ రాంజీ గోండ్ చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని, మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కోశాధికారి ఆడెజంగు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం హన్మంతు, మండల గౌరవాధ్యక్షుడు ఆత్రం జంగు, మండల అధ్యక్షుడు సంద్ర భూమన్న, మండల కార్యదర్శి కుర్సింగ తిరుపతి, ఉపాధ్యక్షుడు కనక గోవర్ధన్, ప్రచార కార్యదర్శి చిక్రం రాందాస్, మంగ శ్రీకాంత్, సకృ తదితరులు పాల్గొన్నారు. తాటిగూడ గ్రామంలో మర్సుకోల రాంజీగోండ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన అధ్యక్షుడు మడావి వెంకటేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం శంకర్, గ్రామ పటేల్ మడావి శేఖర్, అర్జు, రాజేశ్, ప్రమీళ తదితరులు పాల్గొన్నారు.

రాంజీగోండు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కాసిపేట : కొండాపూర్‌లో నివాళ్లర్పిస్తున్న తుడుందెబ్బ నాయకులు

సింగరేణి

గనులు, ఓసీపీపై ఘనంగా ఉగాది వేడుకలు

ఆర్కే-6గనిపై మైసమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న కార్మికులు

శ్రీరాంపూర్, ఏప్రిల్ 9 : శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 6గనిపై ఏజెంట్ ఏవీ రెడ్డి, మేనేజర్ తిరుపతి మైసమ్మ ఆలయాల్లో పూజలు చేసి ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, సేఫ్టీ ఆఫీసర్ కాదాసి శ్రీనివాస్, కొమురయ్య, సీనియర్ పీవో సునీల్, ఈఈ శ్యామ్, పిట్ కార్యదర్శి సదానందం, ఆలయ కమిటీ నాయకులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. శ్రీరాంపూర్ ఆర్కే 5గని సమీప శివాలయంలో ఉగాది వేడుకలు, శివకల్యాణ మహోత్సవం ఘనంగా జరిగాయి. వేడుకల్లో ఆర్కే 5 ఏజెంట్ ఏవీ రెడ్డి తిలోత్తమ, బీ శ్రీనివాస్, కుమారస్వామి, దిలీప్ అభిమన్యు దంపతులు పాల్గొని కల్యాణం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కాసిపేట-2 ఇంక్లైన్ గనిపై..

కాసిపేట, ఏప్రిల్ 9 : మందమర్రి ఏరియాలోని కాసిపేట 2 ఇంక్లైన్ గనిపై మేనేజర్ గొడిశెల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. పండితులు పంచాంగాన్ని వినిపించారు.కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ రాందాస్, సేఫ్టీ ఆఫీసర్ సంతోష్‌రావు, ఇంజినీర్ రఘు, సర్వేయర్ ప్రకాశ్‌రావు, అండర్ మేనేజర్ కృష్ణ, ప్రసాద్, శ్యాంసుందర్, ఐఎన్టీయూసీ నాయకులు కారుకూరి రాంచందర్, ఏఐటీయూసీ సెక్రటరీ గోళ్ల శ్రీనివాస్, నాయకులు ప్రదీప్, చింతం రవి కిరణ్, ఓర్మెన్‌లు సెగ్గం శ్రీనివాస్, సుభాష్ చంద్రబోస్, కార్మికులు పాల్గొన్నారు.

శాంతిఖని గనిపై ఇఫ్తార్

బెల్లంపల్లి, ఏప్రిల్ 9 : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శాంతిఖని బొగ్గు గని ఆవరణలో సోమవారం రాత్రి గని క్యాంటీన్‌లో టీబీజీకేఎస్, ఐఎన్టీయూసీ, హెచ్ఎంఎస్ యూనియన్‌ల ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకే